
విద్యాసరస్వతీ అమ్మవారు

సరస్వతీ నమస్తుభ్యం

- వర్గల్ విద్యాధరిలో వైభవంగా వసంత పంచమి
- సరస్వతీ అమ్మవారి దర్శనం, అక్షర స్వీకారాల కోసం పోటెత్తిన భక్తజనం

వర్గల్, ఫిబ్రవరి 14 : వర్గల్ విద్యాధరి క్షేత్రంలో వసంత పంచమి (శ్రీపంచమి) మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. అమ్మవారి దర్శనార్థం జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకీపై సరస్వతీ అమ్మవారికి అధిష్ఠింపజేసి శంభుగిరి చుట్టూ గిరి ప్రదక్షణ చేపట్టారు. మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి చెప్పన్‌భోగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 56 రకాల మిఠాయిలతో విశేష మహా నివేదన సమర్పించారు. సుమారు 5వేల నుంచి 6 వేల మంది చిన్నారులకు అక్షర స్వీకారాలు చేయించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. స్వర్ణకిరిటి ధారిణిగా సరస్వతీ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.


యాగశాలలో చండీహోమం, నిర్వహిస్తున్న వేద పండితులు

హాజరైన పీఠాధిపతులు, ప్రముఖులు

పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతీస్వామి, తొగుట రాంపురం పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామిజీ, నాచారం శ్రీ క్షేత్రం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతీ స్వామిజీ, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, పలువురు ప్రముఖులు వేడుకలకు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. గజ్వేల్‌రూరల్ సీఐ మోహన్‌రెడ్డి, గౌరారం ఎస్ఐ విజయభాస్కర్ పర్యవేక్షణలో పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టారు.


భక్తులతో కిటకిటలాడుతున్న విద్యాధరి క్షేత్రం


ఆలయ మండపంలో చిన్నారులకు సామూహిక అక్షర స్వీకారాలు చేయిస్తున్న తల్లిదండ్రులు

నేడు 'మల్లన్న' రైల్వే హాల్ట్‌స్టేషన్‌కు

భూమిపూజ

- హాజరుకానున్న మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

చేర్యాల, ఫిబ్రవరి 14 : కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్‌లో భాగంగా సిద్దిపేట జిల్లా కొమురవెల్లి శివారు రైల్వేగేట్ సమీపంలో రైల్వే హాల్ట్‌స్టేషన్ నిర్మాణానికి నేడు కేంద్ర సాంస్కృతిక పర్యాటక, ఈశాన్య ప్రాంత అభివృద్ధిశాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి భూమిపూజ చేయనున్నారు. కార్యక్రమానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ హాజరుకానున్నారు. ఈ మేరకు రైల్వే అధికారులు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశారు. ప్రతిపాదిత స్థలాన్ని చదును చేయించి షామియానా వేయించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు కిషన్‌రెడ్డి, మోహన్‌యాదవ్ పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టనున్నారు.

రైల్వేలైన్‌లో చేరిన మరో పుణ్యక్షేత్రం

కొత్తపల్లి-మనోహరాబాద్ వరకు నాలుగు దశల్లో మొత్తం 151.36 కిలోమీటర్ల పరిధిలో రైల్వేలైన్ నిర్మాణం చేపట్టారు. రెండోదశలో సిద్దిపేట వరకు పనులు పూర్తవడంతో సిద్దిపేట నుంచి సికింద్రాబాద్‌కు రైలు రాకపోకలు కొనసాగుతున్నాయి. గతంలో రూపొందించిన డిజైన్ ప్రకారం మొత్తం 14 స్టేషన్లు ఏర్పాటు చేశారు. అందులో నాచారం లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, వేములవాడ రాజన్న ఆలయం, జగిత్యాల సమీపంలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాలకు రైల్వేస్టేషన్లు చేరువలో ఉన్నాయి. కొమురవెల్లిలోనూ స్టేషన్ ఏర్పాటు చేయాలని భక్తులు, ప్రజాప్రతినిధులు విన్నవించడంతో కేంద్రం ఎట్టకేలకూ స్పందించింది. మల్లన్న ఆలయానికి రెండుకిలోమీటర్ల దూరంలో హాల్ట్‌స్టేషన్ ఏర్పాటుకు అంగీకారం తెలిపింది. దీంతో రైల్వేలైన్‌లో మరో పుణ్యక్షేత్రం చేరినట్లు అయింది.


రైల్వే హాల్ట్‌స్టేషన్ ప్రతిపాదిత స్థలంలో కొనసాగుతున్న షామియానా ఏర్పాట్లు


ఒడిదుడుకుల నడుమ గ్రీన్‌సిగ్నల్ !

రైల్వే హాల్ట్‌స్టేషన్ మంజూరు విషయంలో ఎన్నో ఒడిదుడుకులు నెలకొన్నప్పటికీ చివరకు సత్ఫలితాలు వచ్చాయి. ముందస్తుగా ఐనాపూర్ శివారు తిమ్మారెడ్డిపల్లి ఆర్‌వోబీ - గౌరాయపల్లి శివారులోని ప్రదేశాన్ని పరిశీలించారు. అది కొమురవెల్లి పరిధికి రాకపోవడంతో మల్లన్న భక్తులకు దూ(భా)రమవడంతో గ్రామశివారులో సుమారు 2 కిలోమీటర్ల దూరంలో నిర్మించిన రైల్వేగేట్ సమీపంలో, మల్లన్న ఆలయానికి కేటాయించిన ప్రభుత్వ భూమి అనువుగా ఉండటంతో హాల్ట్‌స్టేషన్ స్థలాన్ని ఖరారు చేశారు.


ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న రైల్వేశాఖ ఉన్నతాధికారులు

కిషన్‌రెడ్డి రాకతో చిగురిస్తున్న ఆశలు

- కేంద్రపర్యాటక మంత్రి హోదాలో తొలిసారి రాక
- పర్యాటక అభివృద్ధికి నిధులివ్వాలని భక్తుల వేడుకోలు



చేర్యాల, ఫిబ్రవరి 14 : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య ప్రాంత అభివృద్ధిశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి నేడు కొమురవెల్లికి రానుండడంతో జిల్లావాసుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కిషన్‌రెడ్డి గతంలో మల్లన్న భక్తుడిగా, అలాగే పలు హోదాల్లో ఆలయానికి వచ్చారు. కొన్నిసార్లు పార్టీ కార్యక్రమాలనూ ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. నేడు కేంద్ర మంత్రి హోదాలో మల్లన్న రైల్వే హాల్ట్‌స్టేషన్‌కు భూమిపూజ చేసేందుకు రానున్నారు. ఈ క్రమంలో పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొమురవెల్లి మల్లన్న ఆలయంలో మూడునెలల పాటు జరిగే మహాజాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివస్తారు. జాతరకు విదేశీయులూ వస్తుంటారు. అయితే, ఇక్కడ సరైన వసతులు లేక భక్తులు అనేక అవస్థలు పడుతున్నారు. ఆలయం చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నా సరైన వసతులు లేవు. మెరుగైన వసతులు కల్పించేందుకు కేంద్ర పర్యాటకశాఖ నిధులను మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. రైల్వే హాల్ట్‌స్టేషన్ నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. నేడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి భూమిపూజ చేయనుండగా నియోజకవర్గ పరిధిలోని సుమారు 1500 నుంచి 2వేల మంది యాదవులను కార్యక్రమానికి తీసుకురానున్నట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. హాల్ట్‌స్టేషన్‌ను మోడల్ స్టేషన్‌గా తీర్చిదిద్దడంతో పాటు ఆలయాభివృద్ధికి పర్యాటక నిధుల హామీ ఇస్తారా? లేదా? పార్లమెంట్ ఎన్నికల వేళ వ్యక్తిగత మైలేజ్ పొందడానికి కార్యక్రమం చేపట్టారన్న అపవాదు మూటగట్టుకుంటారా? అన్నది చర్చనీయాంశంగా మారింది.

జిల్లాలో నలుగురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ



సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 14 : సిద్దిపేట జిల్లాలో నలుగురు మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంపత్‌కుమార్‌ను నల్గొండ మున్సిపాలిటీకి బదిలీ చేశారు. ఆయన స్థానంలో మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి రానున్నారు. చేర్యాల మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్‌ను నిజామాబాద్ కార్పొరేషన్‌కు బదిలీ చేశారు. ఆ స్థానంలో మంచిర్యాల జిల్లా నాస్పూర్ మున్సిపల్ కమిషనర్ రమేశ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. అలాగే గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ విద్యాసాగర్ జీహెచ్ఎంసీకి బదిలీ కాగా, ఆయన స్థానంలో జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మున్సిపల్ కమిషనర్ నర్సయ్య రానున్నారు. ఇక దుబ్బాక మున్సిపల్ కమిషనర్ గణేష్‌రెడ్డి అనారోగ్య కారణాలతో నెలరోజుల నుంచి సెలవుల్లో ఉన్నారు. ఆయన స్థానంలో కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కుమార్‌ను బదిలీ చేస్తూ మున్సిపల్ శాఖ అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సిపల్ సెక్రటరీ మదనకిషోర్ ఉత్తర్వులను జారీచేశారు.

SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బౌరం క్వ్యా పార్క్, జనరల్4/1,TTC,థానె బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.
గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు
ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము తేది. 22.02.2024 నాడు వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
JGPETPJ2308110007	VISHNU THALARI	PARGIPJ2308220007	SRINU GUDUPALLY
JGPETPJ2308220004	KALPANA MANNE	PARGIPJ2308290001	SATHAIAH KARROLLA
JGPETPJ2305230006	SRINIVAS GUDISE	TPRIGPJ2306210001	MOMULA SAIKUMAR
JGPETPJ2308230003	NAROTHAMKUMAR SAYYA	SDSPTPJ2308170005	ALTAF MOHAMMAD
JGPETPJ2308250010	MITYA MOOD	SDSPTPJ2308190002	PRASHANTH THANGADAPALLI
JGPETPJ2308250009	NAROTHAMKUMAR SAYYA	SDSPTPJ2308250004	RANEELA GUDELLA
JGPETPJ2308300004	NAROTHAMKUMAR SAYYA	SDSPTPJ2308260002	RAJASHEKAR GOUD KALALI
MEDA1PJ2305080003	ASHOK KONGOTI	SDSPTPJ2305290011	MOOGA PRABHANJAN
MEDA1PJ2305160012	VENKAMMA PICCHAKUNTLA	SDSPTPJ2309010006	BHASKAR BEGARI
MEDA1PJ2308250004	MANJULA KURMA	TTANDPJ2308070001	V SUDARSHAN
NRSMKPJ2308190002	PYATA MAHESH GOUD	TNDURPJ2308190004	SHIVASHANKAR K
NRSMKPJ2308210002	NAGESH GOUD SARA	TNDURPJ2308260002	MOHAMMAD MOHD
NRSMKPJ2308210007	PRASHANTH SOMANNAGARI	VIKRBPJ2308160004	KATRAVATH JUMMUNA
CHVLAPJ2308100002	THALARI MADHUSUDHAN	VIKRBPJ2308160002	K SRIKANTH
CHVLAPJ2308110001	CHELLARAM SIRVI	ZHRBDPJ2308160002	LAXMAIAH BEGARI
CHVLAPJ2308120001	MAHENDER	ZHRBDPJ2308190001	MALLAMMA BYAGARI
CHVLAPJ2308220001	MAHENDRA	ZHRBDPJ2305230005	MYADAPALLI JAYAMMA
PARGIPJ2308170001	VENKATAIAH BANDI		

క్రింద ఉదహరించిన చిరునామా వద్ద వేలం వేయడం జరుగుతుంది: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 3-6-629, 3 వ అంతస్తు,వీధి నం.8,భూపాల్‌రెడ్డి కాంప్లెక్స్ ,హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. వేలం సమయం: 11.00 AM
మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ మల్లికార్జున రెడ్డి.ఆ. ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.
తేది: 15.02.2024 సం/- అధీకృత అధికారి
స్థలం: హైదరాబాద్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అర్హులకు రుణాలను మంజూరు చేయాలి

- అన్ని బ్యాంకులు లక్ష్యాన్ని సాధించాలి
- కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్

సిద్దిపేట అగ్రికల్చర్, ఫిబ్రవరి 14 : అర్హులైన వారికి బ్యాంక్ రుణాలను మంజూరు చేయాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లీడ్ బ్యాంక్ 2023 సెప్టెంబరు, డిసెంబరు త్రైమాసికానికి సంబంధించి బ్యాంకర్ల సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.5920.29కోట్ల లక్ష్యానికి రూ.4305.69 కోట్ల వ్యాపారాన్ని సాధించినందుకు బ్యాంకర్లను కలెక్టర్ అభినందించారు. వార్షిక క్రెడిట్ ప్లాన్‌లో భాగంగా పనితీరు బాగాలేని బ్యాంకులను సమీక్షించారు. వ్యవసాయశాఖలోని గ్రౌండ్ లెవల్ సిబ్బంది సహాయంతో ఫిబ్రవరి 2024 నాటికి అన్ని బ్యాంకులు లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. పశుసంవర్థక, మత్స్యపరిశ్రమ కింద కిసాన్ క్రెడిట్ కార్డులు బ్యాంకుల ద్వారా మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రూ. 6198.15 కోట్ల పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్‌ను సిద్ధమైనట్లు ఆయన వివరించారు. లక్ష్యాలను లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యజిత్ ఖరారు చేస్తారని చెప్పారు. సమావేశంలో డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సరోజ, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి శ్రీరాంరెడ్డి, జిల్లా ఫిషరీస్ అధికారి మల్లేశం, యూబీఐ రీజనల్ మేనేజర్లు వికాస్, ఎస్‌బీఐ ఆర్ఎం అరుణ్ జ్యోతి, అన్ని బ్యాంకుల ప్రాంతీయ కార్యాలయ అధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బౌరం క్వ్యా పార్క్, జనరల్4/1,TTC, థానె బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.
గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు
ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.
వేలం తేది: 22-02-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-4-1, ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం సమీపంలో,గణేష్ నగర్, కరీంనగర్.505001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
GJWELPJ2308040002	GANESH CHENNOJEE	GJWELPJ2308240009	MUKESHDASS D
GJWELPJ2308070002	ELLADAPU SHANKAR	GJWELPJ2308290007	YADAVAREDDY KARNAMPALLY
GJWELPJ2305090007	GANESH CHENNOJEE	GJWELPJ2308300003	SATHYANARAYANA MANUKA
GJWELPJ2308100009	MALLIKARJUN PEDAPALLY	GJWELPJ2309020004	MUKESHDASS D
GJWELPJ2308110003	SATHYANARAYANA MANUKA	HUNBDPJ2308140003	THIRUPATHI PILLI
GJWELPJ2308110004	SATHYANARAYANA MANUKA	HUNBDPJ2308140016	SANTHOSH DAMMU
GJWELPJ2308120001	MUKESH DASS	HUNBDPJ2308180001	RAMESH CHOPPARI
GJWELPJ2308120007	RAMESH THOTA	HUNBDPJ2308280008	GOPAL KARAMTOTHU
GJWELPJ2308160003	RAJENDAR VOLAPU	SIRCIPJ2308120002	DURGAM THIRUPATHI
GJWELPJ2308160005	KARUNAKAR KASAMOLLA	VMLVDPJ2308020005	SRIKAR BOMMAKANTI
GJWELPJ2308180014	MOHAMMAD MAJEED	VMLVDPJ2308030002	SRIKAR BOMMAKANTI
GJWELPJ2308180013	GADDAM RAJINI	VMLVDPJ2305110006	SRIKAR BOMMAKANTI
GJWELPJ2308210009	MUKESH DASS	VMLVDPJ2308230002	ASHOK KUMMARI
GJWELPJ2308210004	VENKATESHAM KAPPARI	HUNBDPJ2309080007	ASHOK AKULA
GJWELPJ2308240006	NAGARAJU REDDY KOREE		
GJWELPJ2308240007	ANJANEYULU GOUD GADDAM		

వేలం తేది: 22-02-2024 వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 1-8-588, 3వ అంతస్తు, వైష్ణవి హీరో హోండా షో రూమ్ పైన, నక్కలగుట్ట, హన్మకొండ.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
CHRILPJ2308070004	BARIGE VENUGOPAL	CHRILPJ2308190007	SREENIVAS GANGARAMAINA
CHRILPJ2308090001	VELUPULA POCHAMMA	CHRILPJ2308190006	SRIDHAR SUNKARI
CHRILPJ2308160004	KANUKAMMA MALLIGARI	CHRILPJ2308210010	THADURI TEJESH
CHRILPJ2308170010	RAJU PALLE	CHRILPJ2308220009	MOHAMMAD MOHSINBABU
CHRILPJ2308170004	BANDAMIDI SRINIVAS	CHRILPJ2308220001	NAWEEN KUMAR GOPISHETTY
CHRILPJ2308170013	NARSINGA RAO BUCHELLY	CHRILPJ2308260002	THADURU BHAVANI
CHRILPJ2308180011	PASULA ANITHA	CHRILPJ2309010006	BALAKISHAN BAITHI
CHRILPJ2308190008	BANGARI LATHA	CHRILPJ2309020006	VENKATI VALLEPU
CHRILPJ2308190001	KANAKAIAH DYANABOINA		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ ఎం.అశోక్ కుమార్/ఎం.సురేష్ కుమార్ ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.
తేది: 15.02.2024 సం/- అధీకృత అధికారి
స్థలం: కరీంనగర్/వరంగల్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కొండపోచమ్మ హుండీ ఆదాయం రూ.12.23 లక్షలు

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 14: జగదేవ్‌పూర్ మండలం తిగుల్ నర్సాపూర్ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండపోచమ్మ ఆలయ హుండీని దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. 59 రోజులకు గాను రూ.12,23,029 ఆదాయం సమకూరినట్లు దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, ఆలయ ఈవో మోహన్‌రెడ్డి తెలిపారు. ఆ మొత్తాన్ని అమ్మవారి ఆలయ ఖాతాలో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు, ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, కనకయ్య, పూజారులు మల్లయ్య, లక్ష్మణ్, కొండయ్య, తిరుపతి, గోవర్ధన్ పాల్గొన్నారు.


కొండపోచమ్మ హుండీలోని నగదును లెక్కిస్తున్న సిబ్బంది

పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- మామ్ - సామ్ పేరిట కార్యక్రమాలు
- బలహీనంగా ఉన్న 1,145 మంది చిన్నారుల గుర్తింపు
- వారికి పౌష్టికాహారం రెట్టింపు స్థాయిలో అందజేత


సిద్దిపేటఅర్బన్, ఫిబ్రవరి 14: నవజాత శిశువు నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడానికి ఐసీడీఎస్ "మామ్ - సామ్" పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది. సిద్దిపేట జిల్లాలో 5 ప్రాజెక్టులు ఉండగా 47 సెక్టార్లలో 1150 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఆయా కేంద్రాల్లో బలహీనంగా ఉన్న 1013 చిన్నారులను, మరీ బలహీనంగా ఉన్న 132 మంది చిన్నారులను గుర్తించారు. పౌష్టికాహారలోపంతో బరువు తక్కువగా ఉన్న పిల్లలకు బాలామృతం ప్యాకెట్లు, గుడ్లు, పాలను అందజేస్తున్నారు. అయితే మామూలుగా ఉన్న పిల్లలకు ఇచ్చే వాటి కంటే వీరికి రెట్టింపుస్థాయిలో పౌష్టికాహారాన్ని అందజేస్తారు. పౌష్టికాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించడం, వారికి ఏ స్థాయిలో ఆహారాన్ని అందించాలన్న అంశంపై ప్రత్యేకంగా అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇస్తున్నారు.


చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు (ఫైల్)

అంగన్‌వాడీ, హెల్త్ డిపార్ట్‌మెంట్ సమావేశాలు

అంగన్‌వాడీ సెంటర్ పరిధిలోని బాలింతలు, గర్భవతులు, శిశువుల, చిన్నారుల ఆరోగ్య వివరాలు సమగ్రంగా ఉండాలన్న ఉద్దేశంతో అంగన్‌వాడీ, హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి సంయుక్త సమావేశాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. దీంతో ఇరుశాఖలు ప్రతినెలా సమావేశాన్ని నిర్వహించి రికార్డులను సిద్ధం చేస్తున్నారు.

బలహీనంగా ఉన్న పిల్లల గుర్తింపు



జిల్లాలో పౌష్టికాహార లోపం ఉన్న ఐదేళ్లలోపు పిల్లలను దాదాపు వెయ్యి మందికి పైగానే గుర్తించాం. పోషకాహార లోపం ఉంటే భవిష్యత్‌లో చిన్నారులు అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం. బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి వారికి పౌష్టికాహారాన్ని అందించడం కోసం ఐసీడీఎస్ అంగన్‌వాడీ టీచర్స్‌కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం.

- రాంగోపాల్‌రెడ్డి, డీడబ్ల్యూవో

A VI ANAND FANTASY
From the Director of

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,12.30,3.15,5.50,8.30,11.00	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,1.50,4.50,7.50,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.25,10.45,1.20,4.15,7.15,10.20	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.30,1.30,7.30,10.30	సినిమాస్ - బాలానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,1.40,4.40,7.40,10.40	సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05,2.05,5.05,8.05,11.00	మంజీరా మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.35,10.45	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.20,7.50,10.50	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.35,10.45	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50,1.50,7.50,10.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.40,1.40,4.40,7.40,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,1.30,5.25,7.50,10.50	సుధా - శాలిబండ 10.30,1.40,8.00,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.00,4.30,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,1.10,4.10,7.10,10.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.20,7.30,10.40	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.20,1.20,4.20,7.20,10.20	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.25,4.25,7.20,10.15	టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.40,1.40,4.40,7.40,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.40,7.30,10.30
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,10.30,12.30,1.30,3.30,1.30,6.30,7.30,9.30,10.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40,1.40,4.40,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,1.30,7.30,10.30	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30	

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ 11.15,6.00	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తాళ్లూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
		ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ

ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి

శ్రీరామ 70 - వనపర్తి
మల్టిప్లెక్స్ - గద్వాల్
మహోహర్ 70 - నారాయణపేట
శ్రీ సాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట

శ్రీనివాస 70 - చౌటుప్పల్
ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి

ఖమ్మం **నిజామాబాద్** **నల్గొండ** **రంగారెడ్డి** **మెదక్** **రాయచూర్** **మహబూబ్‌నగర్** **కరీంనగర్**


GLOBAL CINEMAS LLP

అవకతవకల్లో మా ప్రమేయం లేదు

● పునరుద్ధరణ కమిటీసభ్యులకు తెలిపిన మల్లన్న ఆలయ సిబ్బంది

చేర్యాల, ఫిబ్రవరి 14: కొమురవెల్లి మల్లన్న ఆలయ వసతి గదుల కేటాయింపు డబ్బుల అవకతవకల్లో తమ ప్రమేయమేమీలేదని పారిశుధ్య సిబ్బంది బుధవారం పునరుద్ధరణ కమిటీ సభ్యులకు వెల్లడించారు. పలువురు భక్తులు చెల్లించిన డిపాజిట్ డబ్బులతో పాటు ఎక్స్‌టెన్షన్‌కు సంబంధించిన రశీదు ఇవ్వని విషయాన్ని ఇటీవల పునరుద్ధరణ కమిటీ సభ్యుల తనిఖీలో గుర్తించి ఇరువురు సిబ్బందికి విధులు మార్చారు. ఈ విషయమై బుధవారం కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, సభ్యుడు లింగంపల్లి శ్రీనివాస్ ఎదుట సిబ్బంది అసలు విషయాన్ని వెల్లడించారు. గదుల కేటాయింపుతో పాటు డిపాజిట్ సర్దుబాటు అంశాలకు సంబంధించి వసూలు చేసిన డబ్బులను ఇన్‌చార్జిలకు మాత్రమే అప్పగిస్తామని చెప్పారు. అధికారుల సూచన మేరకు వీఐపీలను దర్శనానికి తీసుకు వెళ్లిన సమయంలో ఇచ్చే డబ్బును మాత్రమే తాము తీసుకుంటామన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,6.20,9.40	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,1.30,4.40,7.35,10.40
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.30,4.15,7.25,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.35,1.35,4.40,7.45,10.40

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.30am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.25,4.40,7.45,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.00,7.35	ఏషియన్ రాధిక - కాప్రా 10.20,7.45,10.45
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.20,7.05,10.25	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.35,7.45,10.45
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.15,7.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.20,4.40,7.35,10.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 7.05,10.25	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.40
PVR గలేరియా - పంజాగుట్ట 12.50,7.00,10.50	సినిమాస్ - బాలానగర్ 2.00,6.40
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 6.40,10.00	సినిమాస్ - చందానగర్ 2.00,6.40
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 3.25,7.40,10.35	లక్ష్మీనరసింహ - మియాపూర్ 12.50,7.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.10,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.50,7.30
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.00,7.00	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.20,7.30	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.00,7.00,10.30
PVR ఎస్2 సోమ - మల్లాపూర్ 1.10,7.05	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.00,1.15,4.30,7.15,10.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 12.10,10.10	స్కైమాల్ - సన్నతినగర్ 10.30,4.00,10.45
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 12.45,7.00	టివోలి - సికింద్రాబాద్ 10.30,4.40,4.40,10.45
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 12.35,6.50	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 12.00,6.40	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.50,6.40	
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,4.40,11.10	
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.30,7.35	
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.10,7.30	

GLOBAL CINEMAS LLP

RS PRAVEEN KUMAR BIOPIC

రేపే బ్రహ్మాండమైన విడుదల



మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00


PVR GALLERIA గలేరియా - పంజాగుట్ట **7.20pm** (ప్రీమియర్ షో)
శుక్రవారం నుండి: **10.10am**

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.35am	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00am	INOX నెక్లెస్ సత్వ - కావాడిగూడ 11.30am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

PRAVEEN IPS MOVIE TEAM 9989522999

రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND


శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50am	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30pm

BHAVANI FILMS 9848028739

వాలెంటైన్స్ డే స్పెషల్

నేడే చూడండి



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
8.00,11.15,2.30,6.00,9.30

సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00,1.00,2.30,6.30,9.30	సంధ్య 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00am
శాంతి 70ఎంఎం - నారాయణగూడ 8.00,2.15,6.00	రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 8.00,11.45,2.45,6.45	మల్లిఖార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 7.30,11.15,2.30
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.00,11.20,2.30	BR హైటెక్ 70 - మాదాపూర్ 8.00am
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 9.30pm	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 8.00am	సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం 8.00am
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	విజేత 70ఎంఎం - బోరబండ 8.00am
స్వప్న 70 - కాటెదాన్ 2.15pm	భుజంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
	సాయిరంగ 70 - మియాపూర్ 7.30am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00am	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 6.40pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 9.45,9.50,10.00,12.50,4.05	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.50pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.15,1.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,7.20	మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.45,7.45,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.00,10.20
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 12.00,7.05	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.20pm	సినిమాస్ - బాలానగర్ 12.00,10.20
PVR గలేరియా - పంజాగుట్ట 10.50pm	మంత్రామాల్ - అత్తాపూర్ 10.30am	సినిమాస్ - చందానగర్ 12.00,10.20
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40pm	సుధా - శాలిబండ 3.50pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.45pm
		విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.30

SRIMATHA CREATIONS RELEASE 9396820630

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00am	INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 11.15am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05am	INOX నెక్లెస్ సత్వ - కావాడిగూడ 11.00am

సినీ ప్లానెట్ - కొంపల్లి	PVR గలేరియా - పంజాగుట్ట	PVR అట్రియమ్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	PVR ఎస్2 సోమ - మల్లాపూర్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
PVR ఎస్2 70ఎంఎం - వరంగల్	శ్రీనివాస ఎ/సి - ఆమంగల్	సత్యనారాయణ - చెందూరు
వేణు మాల్ ఎ/సి - నిజామాబాద్	శ్రీసాయి డీలక్స్ - నర్సాపూర్	మోహన్ ఎ/సి - కె.సముద్రం

SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

BLASTING BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30	SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,9.00,11.00,12.00,2.00,5.00,5.20,8.00,11.00	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 9.30,12.00,12.50,4.10,6.40,7.30,10.00,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.15,4.30,7.45,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,12.45,3.55,7.05,10.15	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 9.30,12.50,4.10,6.40,7.30,10.00,10.50	సినిమాస్ - బాలానగర్ 10.00,1.15,4.30,7.45,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,3.40,4.20,7.40,11.00	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.30,12.40,4.10,4.40,7.30,10.50	సినిమాస్ - చందానగర్ 10.00,1.15,4.30,7.45,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.50,12.05,1.00,2.50,4.20,7.00,7.40,10.20,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 9.45,1.05,4.25,7.45,11.05	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,1.15,4.30,7.45,11.00
		రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.15,4.30,7.45,11.00

GLOBAL CINEMAS LLP



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ **10.45,2.00,5.45,9.00**
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

వెంకటరమణ/పద్మావతి - కాచిగూడ 2.45,6.15	తాళ్లూరి ఎ/సి - ఇసిఐఎల్ 2.15,9.15

SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 2.30,9.30	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.05	నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,7.35,10.50	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.00,1.15,4.30,7.45,11.00	సినిమాస్ - చందానగర్ 10.00,1.10,7.30,10.40
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,7.45,11.00	అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.30,7.25,10.40	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.05,7.50
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,4.20,7.35,11.00	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.45,8.15	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.00,7.00,10.00
గలేరియా - పంజాగుట్ట 10.00,1.05,7.35,10.50	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.25,1.25,7.40,10.25	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,4.15,7.20,10.30
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,7.40,10.55	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.25,4.35,7.35,10.30	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,10.30
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,12.45,7.20,10.35	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.25,4.25,7.25,10.30	స్కై మాల్ - సన్నతినగర్ 11.00,5.00,10.30
పివిఆర్ - ముసారాంబాగ్ 1.10,7.35,10.40	ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,4.40,7.35,10.50	టివోలి - సికింద్రాబాద్ 10.50,4.40,10.40
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.00,7.40,10.55	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.55,4.30,7.40,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.30,1.40,10.30
అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,7.35,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 4.40,7.40,10.35	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.15
ఎస్2 సోమ - మల్లాపూర్ 10.00,4.20,7.35,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.20,4.40,10.30	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.45,6.15,9.45
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.10,7.45,11.00	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,1.45,7.45,10.45	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.40
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.10,7.35,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,7.15,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.00,7.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.15,7.45,11.00	సినిమాస్ - బాలానగర్ 10.20,1.30,7.20,10.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30,1.25,4.30,7.40,10.35

పంపకాలకు వేళాయే!

- ఢిల్లీలోని ఉమ్మడి ఆస్తుల విభజనకు ముందడుగు
- 19.781 ఎకరాలలో.. ఏపీకి 11.356, తెలంగాణకు 8.245 ఎకరాలు
- తెలంగాణ ప్రతిపాదనకు ఏపీ ఓకే



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో రెండు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడిగా ఉన్న ఆస్తుల విభజనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఉమ్మడి(ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)భవన్ విభజనకు మార్గం సుగమమైంది. మొత్తం 19.781 ఎకరాలలో ఉన్న ఉమ్మడి భవన్ ఆస్తులలో ఏపీకి 11.356 ఎకరాలు, తెలంగాణకు 8.245 ఎకరాలు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఏపీ సర్కారు సుముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ స్పందనను కేంద్ర హోంశాఖ బుధవారం తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేసింది. తెలంగాణ సీఎం ఎ.రేవంత్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి చొరవతో గత నెలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ భవన్ అధికారులతో కేంద్ర హోంశాఖ కీలక సమావేశం నిర్వహించింది. అనంతరం ఉమ్మడి ఆస్తుల విభజనపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఏపీ భవన్ కింద ఉన్న గోదావరి బ్లాక్ 4.315 ఎకరాలు, శబరి బ్లాక్‌తో పాటు అంతర్గత రహదారులు, దుకాణాలు(ఆక్రమణకు గురైన ప్రాంతం) ఉన్న 0.512 ఎకరాలు, నర్సింగ్ హాస్టల్ 3.359 ఎకరాలు, పటౌడీ హౌస్‌లో 2.396 ఎకరాలు ఏపీకి ఇచ్చేలా ప్రతిపాదన చేశారు. అదే విధంగా శబరి బ్లాక్ కింద ఉన్న 3 ఎకరాలు, పటౌడీ హౌస్‌లో ఉన్న 5.245 ఎకరాలు తమకు కేటాయించేలా తెలంగాణ ప్రతిపాదన చేసింది. అయితే తమకు ప్రతిపాదించిన అంతర్గత రహదారులు, దుకాణాలు(ఆక్రమణలు) ఉన్న ప్రాంతం(0.512 ఎకరాలు) విలువ దాదాపు రూ.250 కోట్లు అని, ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోలేకపోతే అందుకు సరిసమానమైన భూమిని శబరి బ్లాక్ లేదా పటౌడీ హౌస్‌లోని భూమి నుంచి కేటాయించాలని ఏపీ షరతు విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ వివరణ కోరుతూ కేంద్ర హోంశాఖ బుధవారం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది.

58:42 నిష్పత్తిలో పంపకాలు..

ఢిల్లీలోని ఉమ్మడి ఏపీ భవన్‌కు భూములు, భవనాలు సహా దాదాపు రూ.9,913.505 కోట్ల(దాదాపు పది వేల కోట్లు) విలువైన ఆస్తులు ఉన్నాయి. గోదావరి బ్లాక్, శబరి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడీ హౌస్ అనే విభాగాల కింద ఉమ్మడి భవన్ ఆస్తులు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రానికి బయట ఉన్న ఆస్తులను రెండు తెలుగు రాష్ట్రాలు 58:42 నిష్పత్తిలో పంచుకోవాలని రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచారు. కాగా, భవన్ పంపకాలలో ఏపీకి 58.32శాతం, తెలంగాణకు 41.68 శాతం ఆస్తులు రానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం పటౌడీ హౌస్‌లోని 5.245 ఎకరాల్లో నూతన తెలంగాణభవన్ నిర్మించేందుకు సిద్ధమవుతోంది.



తమ సోదరుడి పాడె మోస్తున్న మల్లు భట్టి విక్రమార్క, రవి

సోదరుడికి కన్నీటి వీడ్కోలు పలికిన భట్టి

- పాడె మోసి నివాళులు

వైరా, ఫిబ్రవరి 14: అనారోగ్యంతో మృతిచెందిన విశ్రాంత ఆయుష్ అదనపు డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు అంత్యక్రియలు బుధవారం ఆయన స్వగ్రామంలో అశ్రునయనాల మధ్య ముగిశాయి. డాక్టర్ వెంకటేశ్వర్లు సోదరులైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవి ఆయన పాడె మోసి నివాళులర్పించారు. అంత్యక్రియలకు ముందు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రతో ఆయన స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురానికి తీసుకువచ్చారు. గంటసేపు గ్రామస్థుల సందర్శనార్థం అక్కడ ఉంచారు. ఆ తర్వాత ఆయన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు.

రాష్ట్రంలో భారీగా అధికారుల బదిలీలు

- మునిసిపల్ కమిషనర్లు, వ్యవసాయశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్లతో పాటు 95 మంది డీఎస్పీలకు స్థానచలనాలు
- జీహెచ్ఎంసీలో కమిషనర్ల బదిలీలు చర్చనీయాంశం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికారుల బదిలీలు చేపట్టింది. ఈ మేరకు సంబంధిత శాఖలు బుధవారం ఉత్తర్వులు జారీ చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో విధులు నిర్వహిస్తున్న 114 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర మునిసిపల్‌శాఖ ఉత్తర్వులిచ్చింది. మంగళవారం 40 మంది కమిషనర్లను బదిలీ చేయగా బుధవారం మరో 74 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులిచ్చింది. ప్రధానంగా జీహెచ్ఎంసీ పరిధిలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న మునిసిపల్ కమిషనర్ల బదిలీ చర్చనీయాంశమైంది. గత ప్రభుత్వ పెద్దల అండదండలతో ఏళ్లుగా జీహెచ్ఎంసీ పరిధిలో తిష్ఠవేసిన పలువురు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు స్థానచలనం కల్పించారు. అలాగే రాష్ట్ర వ్యవసాయశాఖలో పనిచేస్తున్న తొమ్మిది మంది అసిస్టెంట్ డైరెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీచేశారు. మహబూబాబాద్ డీఏవోగా అభిమన్యు, భద్రాద్రి కొత్తగూడెం డీఏవోగా బి.బాబూరావు, సూర్యాపేట డీఏవోగా శ్రీధర్‌రెడ్డిని నియమించారు. పలు డివిజన్లకు ఏడీఏలను కూడా మార్చారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా సివిల్, తదితర విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 95 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం 110 మంది డీఎస్పీలు బదిలీ కాగా రెండో జాబితాలో మరో 95 మందిని బదిలీ చేశారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా రేపు సార్వత్రిక సమ్మె

బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న నిర్వహించనున్న కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను, కార్పొరేట్, మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ట్రేడ్ యూనియన్ సంఘాలు, రైతుసంఘాల ఐక్యవేదిక సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చాయని పేర్కొన్నాయి. ఈ మేరకు వామపక్ష పార్టీల తరఫున సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐఎంఎల్(ప్రజాపంథా) పోటు రంగారావు, సీపీఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) చలపతిరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



ప్రజాహిత యాత్రలో బండి సంజయ్

'కాళేశ్వరం' బాధ్యులను ఎందుకు అరెస్టు చెయ్యలే?

- ఎంపీ బండి సంజయ్

సిరిసిల్ల, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి నివేదిక రూపొందించి చర్యలు తీసుకోవాలని కోరినా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. కాళేశ్వరం బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. అంతేకాక, ఎన్నికల టికెట్ కోసం కన్నకొడుకు పేరునే మార్చేసిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు. కేటీఆర్ అసలు పేరు కల్వకుంట్ల అజయ్‌రావు అని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాల్లో బండి సంజయ్ బుధవారం ప్రజాహిత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తనకు టికెట్ ఇవ్వడం లేదని తెలుసుకున్న కేసీఆర్.. అజయ్‌రావును తీసుకెళ్లి మీ పేరే పెట్టుకున్నానని ఆయనకు చెప్పి టికెట్ తెచ్చుకున్న మోసగాడు కేసీఆర్ అని విమర్శించారు. అబద్ధాలు, మోసాల్లో కేటీఆర్ అయ్యను మించిపోయాడని ఎద్దేవా చేశారు. అయ్య(కేసీఆర్) ఏక్ నంబర్ అయితే కొడుకు(కేటీఆర్) దస్ నంబరని అన్నారు. తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తోందని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ. 1,408 కోట్లు నిధులు ఇచ్చిందని తెలిపారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తే రాముడికి ఓటు వేసినట్లేనని తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన బీజేపీ కొట్లాడితే కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వడం న్యాయమా? అని అడిగారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితి లేదని, ఎన్నికల కోడ్ నెపంతో ఆ పార్టీ నేతలు తప్పించుకునే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో 2 లక్షల మందికి 'ముఫ్త్ బిజిలీ'!

(మొదటి పేజీ తరువాయి)

తొలిదశలో భాగంగా 34,59,585 మందికి ఉచితంగా విద్యుత్‌ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఇదే సమయంలో ప్రధాని మోదీ ప్రకటించిన ముఫ్త్ బిజిలీ యోజన రాష్ట్రంలో సంపూర్ణంగా అమలయితే దాదాపు 2 లక్షల మందికి లబ్ధి చేకూరవచ్చని సంబంధిత అధికారవర్గాలు తెలిపాయి. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వంపై గృహజ్యోతి భారం స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది. మరోవైపు, ప్రతీ నెల 150 యూనిట్ల దాకా విద్యుత్ వినియోగించేవారికి 1-2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకోవటానికి అవకాశం ఉంది. దీనికి రూ.1.10 లక్షలు వ్యయం కానుండగా... రూ.60 వేలు సబ్సిడీ లభిస్తుంది. మిగిలిన రూ.50 వేలు సొంతంగా పెట్టుకోవాలి. 150 యూనిట్ల విద్యుత్ వాడకానికి నెలకు రూ.700 దాకా బిల్లు వచ్చే అవకాశం ఉండగా... సోలార్ యూనిట్‌తో రూ.625 మేర ఆదా అవుతుందని, బిల్లు కేవలం రూ.75 మాత్రమే చెల్లించే పరిస్థితి ఉంటుందని తెలుస్తోంది. కేంద్ర పథకం కింద రూఫ్‌టాప్ (ఇంటి పైకప్పు మీద) సోలార్ యూనిట్లు పెట్టుకుంటే... వేసవిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా విద్యుత్తు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది. ఈ విద్యుత్‌ను సొంతంగా వాడుకోవచ్చు లేదా డిస్కమ్‌లకు విక్రయించుకోవచ్చు. చీకటిపడ్డాక సౌరవిద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుంది కాబట్టి ఆ సమయంలో బ్యాటరీలో నిల్వ చేసిన కరెంట్‌ను లేదా డిస్కమ్‌లు సరఫరా చేసే కరెంట్‌ను వాడుకోవాల్సి ఉంటుంది. కాగా, వినియోగదారుల నుంచి కొనుగోలు చేసే విద్యుత్ ధరను కేంద్రం ఖరారు చేయనుంది.

యూనిట్ల వినియోగం	సోలార్ ప్లాంట్	వ్యయం	కేంద్రం సబ్సిడీ	వినియోగదారుడు భరించాల్సింది
0-100	1 కిలోవాట్	రూ.60 వేలు	రూ.30 వేలు	రూ.30 వేలు
150	2 కిలోవాట్లు	రూ.1.10 లక్షలు	రూ.60 వేలు	రూ.50 వేలు
300	3 కిలోవాట్	రూ.1.65 లక్షలు	రూ.78 వేలు	రూ. 87 వేలు

ముఫ్త్ బిజ్లీ యోజన

ముఫ్త్ బిజ్లీ యోజనలో ఒక కిలోవాట్ సోలార్ ప్లాంట్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు లేదా అంతకన్నా ఎక్కువ కిలోవాట్ సోలార్ ప్లాంట్లకు రూ.78 వేలు సబ్సిడీ లభిస్తుంది.

భారీగా పెరిగిన సబ్సిడీ

సోలార్ రూఫ్‌టాప్ పథకం ప్రారంభించిన కొత్తలో కేంద్రం 3 కిలోవాట్లదాకా 40 శాతం సబ్సిడీ ఇస్తుండేది. అయితే, క్రమేణా దీనిని తగ్గించుకుంటూ వచ్చారు. ప్రస్తుతం ప్రతి కిలోవాట్‌కు రూ.18 వేల చొప్పున 3 కిలోవాట్లకు రూ.54 వేలు సబ్సిడీ ఇస్తున్నారు. 3 కిలోవాట్ల నుంచి 10 కిలోవాట్ల దాకా కిలోవాట్‌కు రూ.9 వేల చొప్పున సబ్సిడీ ఇస్తున్నారు. ఇక అపార్టుమెంట్లు వంటి గ్రూప్ హౌసింగ్‌కు కిలోవాట్‌కు రూ.9 వేల దాకా సబ్సిడీ లభిస్తోంది. అయితే, ప్రస్తుతం ప్రకటించిన ముఫ్త్ బిజిలీ యోజనలో సబ్సిడీని భారీగా పెంచారు. ఈ పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం http://pmsuryaghar.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత ఇంటి పైకప్పు మీద సోలార్ యూనిట్ పెట్టుకోవచ్చు. దక్షిణ డిస్కమ్ (ఎస్పీడీసీఎల్-హైదరాబాద్) పరిధిలో 80 మంది, ఉత్తర డిస్కమ్ (ఎన్పీడీసీఎల్-వరంగల్) పరిధిలో 82 మంది సోలార్‌ప్లాంట్ విక్రేతలు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు షాక్

కాంగ్రెస్‌లో చేరిన 36 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు

కొత్తగూడెం టౌన్/వైరా/సూర్యాపేట, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. కొత్తగూడెం, సూర్యాపేట మునిసిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు పార్టీ ఫిరాయించారు. కొత్తగూడెం మునిసిపాలిటీలో బీఆర్ఎస్‌కు చెందిన ఓ కౌన్సిలర్‌తో పాటు పలువురు మహిళా కౌన్సిలర్ల భర్తలు, బంధువులు సుమారు 20 మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరంతా బుధవారం ఖమ్మం జిల్లా వైరాలో ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఏఐసీసీ పరిశీలకుడు రోహిత్‌చౌదరి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 19న కొత్తగూడెం చైర్‌పర్సన్ సీతాలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెడుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. మరోవైపు, ఎన్నో హై డ్రామాల మధ్య సూర్యాపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పదవిని బీఆర్ఎస్ నిలబెట్టుకున్నప్పటికీ బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు మాత్రం చేజారిపోతున్నారు. మునిసిపల్ చైర్‌పర్సన్ పదవిని ఆశించిన 31వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిలను, ఆమె భర్త దిలీప్‌రెడ్డిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంతో 16 మంది అసమ్మతి కౌన్సిలర్లు బుధవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సిద్దిపేట సీపీ డాక్టర్ అనురాధ

సిద్దిపేట క్రైం, ఫిబ్రవరి 14: మూఢ నమ్మకాలు, బాణామతి, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సిద్దిపేట సీపీ డాక్టర్ బి.అనురాధ పోలీస్ కళాబృందం సభ్యులకు, తెలంగాణ సాంస్కృతి సారథి సభ్యులకు సూచించారు. బుధవారం ఆమె పోలీస్ కళాబృందం, సిద్దిపేట జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులతో ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాల గురించి సమీక్ష నిర్వహించి మాట్లాడారు. గృహహింస, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, రోడ్డు ప్రమాదాలు, వివిధ కారణాలతో చేసుకున్న ఆత్మహత్యలు, సామాజిక రుగ్మతల గురించి బృందం సభ్యులు సమష్టిగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో రవి, తెలంగాణ సాంస్కృతిక సారథి టీమ్ లీడర్స్ కళాంజలి రాజేష్, వెంకటాపురం రవి, పిల్లిట్ల శ్యాంసుందర్, ఎనగందుల భాస్కర్, రాజు, రవీందర్‌రెడ్డి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ ఏసీపీగా బాలాజీ బాధ్యతల స్వీకరణ

గజ్వేల్, ఫిబ్రవరి 14: గజ్వేల్ ఏసీపీగా ఏ.బాలాజీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఏసీపీగా బాధ్యతలు నిర్వహించిన రమేశ్ బదిలీపై వచ్చిన బాలాజీకి బాధ్యతలను అప్పగించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాలాజీ సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీ శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో గంజాయి, డ్రగ్స్ అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిర్మూలించేందుకు కృషిచేయాలని ఏసీపీకి సూచించారు. పీడీఎస్ బియ్యం, ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెట్టాలని, అక్రమ రవాణాను అరికట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏసీపీ బాలాజీ మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు.

తూప్రాన్ డీఎస్పీగా సోమ వెంకట్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

తూప్రాన్, ఫిబ్రవరి 14: తూప్రాన్ పోలీసు సబ్ డివిజన్ డీఎస్పీగా సోమ వెంకట్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తూప్రాన్ డీఎస్పీ వి.యాదగిరిరెడ్డిని డీజీపీ కార్యాలయానికి బదిలీ చేశారు. రాచకొండ సైబర్ క్రైమ్ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న సోమ వెంకట్‌రెడ్డిని తూప్రాన్ డీఎస్పీగా నియమించారు. తూప్రాన్ డీఎస్పీగా నియామకమైన సోమ వెంకట్‌రెడ్డి బుధవారం తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు.

ఆలిండియా జేఈఈ మెయిన్స్‌లో 'శ్రీ అక్షయ' ప్రతిభ



వివేక్, కమ్మరి వంశీకృష్ణ, నిమ్మి జేమ్స్, సాయినాథ్

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 14: ఆలిండియా జేఈఈ మెయిన్స్-2024 ఫలితాల్లో సంగారెడ్డి చౌరస్తా సమీపంలోని శ్రీ అక్షయ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వివేక్ 97.76 శాతం స్కోరు సాధించి ఉత్తమ స్థానం సాధించారు. అదేవిధంగా కమ్మరి వంశీకృష్ణ 95.43, నిమ్మి జేమ్స్ 92.76, సాయినాథ్ 92.20 స్కోరు సాధించి ప్రతిభ కనబర్చారు. దీంతో విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వీరప్ప, ప్రిన్సిపాల్ శ్రీశైలం, డైరెక్టర్లు భానుచందర్‌రెడ్డి, రాజుగౌడ్, సుధాకర్‌జోషి అధ్యాపక బృందం అభినందించారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలి: కలెక్టర్



కలెక్టర్ రాజర్షిషాను కలిసిన బదిలీపై వచ్చిన జిల్లా అధికారులు

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 14: రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలని మెదక్ కలెక్టర్ రాజర్షిషా సూచించారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో అగ్రిటెక్ సౌత్-2024 పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. రేపటి నుంచి ఈనెల 18 వరకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో అగ్రిటెక్ సౌత్-2024 సదస్సు నిర్వహిస్తున్నారన్నారు. మూడురోజుల పాటు వ్యవసాయ ఉత్పత్తులు వాటి పెంపకం, పునరుత్పత్తి వ్యవసాయం, పశుసంరక్షణ, చేపలు, కోళ్ల పెంపకం, ఆయిల్‌పామ్ సాగు, వ్యవసాయ యాంత్రీకరణ, పోషక భద్రత, ఉద్యాన పంటలు, సమీకృత వ్యవసాయ పద్ధతులు, రైతు ఉత్పాదన సంస్థలు, అగ్రిస్టార్టప్‌ల గురించి చర్చలు జరుగుతాయన్నారు. 150 స్టాల్స్ ఏర్పాటు చేసి వారి ప్రయోజనాలు వివరించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. బదిలీల్లో భాగంగా మెదక్ జిల్లాకు కొత్తగా వచ్చిన అధికారులు జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో శ్రీనివాస్‌రావు, డీపీవో యాదయ్య బుధవారం కలెక్టర్ రాజర్షిషాను మర్యాదపూర్వకంగా కలిశారు. అధికారులకు కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించాలి

- జిల్లా ప్రధాన న్యాయాధికారి ప్రభాకర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాన న్యాయాధికారి ప్రభాకర్‌రావు

సంగారెడ్డి క్రైం, ఫిబ్రవరి 14: వచ్చేనెల 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ప్రధాన న్యాయాధికారి కె.ప్రభాకర్‌రావు తెలిపారు. జిల్లా కోర్టులోని ఆయన ఛాంబర్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ మార్చి 9న జరుగుతున్నదన్నారు. సంగారెడ్డి, జోగిపేట, నారాయణఖేడ్ కోర్టులలో జరిగే ఈ లోక్ అదాలత్‌లో పరిష్కారానికి అనువైన కేసులు, క్రిమినల్ కాంపౌండేబుల్, సివిల్, ట్రాఫిక్, ట్రాన్స్‌కో తదితర కేసులన్నీ పరిష్కరించుకోవాలని కక్షిదారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలతల ద్వారా ఇరువర్గాల వారికి సమ న్యాయం, సత్వర న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు న్యాయాధికారి జి.సుదర్శన్, న్యాయాధికారులు సునీతా రవీందర్‌రెడ్డి, కృష్ణార్జున, లావణ్య, పి.లక్ష్మణ్‌చారి, తేజశ్రీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె.హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్.. బీఆర్ఎస్ తోడుదొంగలు

మాసాయిపేట ఫిబ్రవరి 14: కాంగ్రెస్.. బీజేపీ మధ్య మేడిగడ్డ, కాళేశ్వరం కయ్యాలు.. ఇరు పార్టీల సభలు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకేనని, రెండుపార్టీలూ తోడుదొంగలనీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆరోపించారు. బీజేపీ లోక్‌సభ ఎన్నికల కార్యాలయాన్ని బుధవారం మూసాపేట మండలంలో ప్రారంభించి మాట్లాడారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు నెరవేర్చడంలో తత్తరపాటులో, అయోమయంలో పాలన సాగిస్తోందన్నారు. ఇప్పటివరకు చాలా మంది రైతులకు రైతుబంధు అందలేదన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్‌ల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్‌బాబు అన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అద్భుత విజయం సాధించి మరోమారు కేంద్రంలో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. బీజేపీ నాయకులు బస్వరాజ్ లక్ష్మీనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, మహేష్, సంగమేశ్వర్, సంతోష్, పాపన్నగారి వేణు, పాండు, ప్రణతి పాల్గొన్నారు.



బీజేపీ కార్యాలయం ప్రారంభం అనంతరం మాట్లాడుతున్న నేతలు

పనిచేసే కంపెనీకే టోకరా!

- రూ.40 లక్షలతో ఉడాయించిన మేనేజర్

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): తాను పనిచేస్తున్న ఓ ఫైనాన్స్ కంపెనీకి రూ..40 లక్షలు కన్నం వేసి బ్యాంక్ మేనేజర్ పరారైన ఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా కొండపాక మండల సిరిసింగసెల్ల ప్రాంతానికి చెందిన తాటిపాముల శ్రీనివాస్ బోయిన్‌పల్లి ఆర్యసమాజ్ సమీపంలో ఉన్న స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్‌లో క్లస్టర్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ బ్యాంకులో డ్వాక్రా రుణాలు మహిళలకు తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తుంటారు. కొంతకాలంగా రుణాలు ఇస్తూ వాటిని మహిళల వద్ద నుంచి సక్రమంగానే వసూలు చేస్తున్నాడు. వారు నెలనెలా చెల్లిస్తున్న వడ్డీ, అసలు బ్యాంకుల జమకావడం లేదు. దీనికి తోడు దీనికి సంబంధించి రూ.10 లక్షలు బ్యాంకులో నుంచి తీసుకుని వెళ్లిపోయాడు. మూడురోజులుగా బ్యాంకుకు రాలేదు. దీంతోపాటు అతడి ఫోన్ పనిచేయకపోవడంతో అనుమానం వచ్చి పై అధికారులు బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చీటింగ్ కేసు కిం నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి



శివకుమార్(ఫైల్)

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 14: గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతిచెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలంలోని జంగరాయి గ్రామంలో బుధవారం చోటు చేసుకున్నది. వివరాలకు వెళ్తే.. గ్రామానికి చెందిన బందెల శివకుమార్(39) ఉపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లి ఫైనాన్స్‌లో ఆటో తీసుకొని, ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల ఆటోల్లో ప్రయాణించే వారు తగ్గడంతో.. గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు పెరిగాయి. ఆటో ఫైనాన్స్ కిస్తీలు కట్టలేని పరిస్థితి నెలకొన్నది. దీంతో కొన్నిరోజులుగా దిగులుగా ఉన్నాడు. మనోవేదనకు గురైన శివకుమార్ బుధవారం గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య పూర్ణమ్మ, కుమారుడు అక్షిత్, కూతురు దీక్షిత ఉన్నారు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అగ్ని ప్రమాద ఘటనలో కార్మికుడి మృతి

- 20 గంటల తర్వాత గుర్తింపు
- రియాక్టర్ల మధ్య దొరికిన మృతదేహం

పటాన్‌చెరు రూరల్, ఫిబ్రవరి 14: పాశమైలారంలోని సీఎంహెచ్ పరిశ్రమలో మంగళవారం జరిగిన పేలుడు, అగ్ని ప్రమాదం ఘటనలో ఓ కార్మికుడు మృతి చెందాడు. కార్మికులంతా భద్రంగా ఉన్నారని యాజమాన్యం చెప్పగా.. ఆంధ్రజ్యోతి మాత్రం ఓ కార్మికుడు గల్లంతైన విషయాన్ని ప్రస్తావించింది. సీఎంహెచ్ పరిశ్రమలో జరిగిన పేలుడు, అగ్ని ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇదే ప్రమాదంలో ఉత్తర ప్రదేశ్ చెందిన శ్యాంబాబు (22) మృతి చెందాడు. శ్యాంబాబు మృతదేహాన్ని కనుక్కోవడానికి యాజమాన్యానికి, అధికారులకు 20 గంటల సమయం పట్టింది. రియాక్టర్ల వద్ద గోడ శిథిలాల మధ్య శ్యాంబాబు మృతదేహాన్ని బుధవారం సాయంత్రం గుర్తించారు. కార్మికుడు గల్లంతు అయినట్లు గుర్తించిన తోటి కార్మికులు, కుటుంబ సభ్యులు పరిశ్రమ వద్దకు చేరుకుని తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో శ్యాంబాబు విషయం వెలుగు చూసింది. కాగా, శ్యాంబాబు మృతి చెందాడని తెలిసినా.. యాజమాన్యం మృతదేహాన్ని దాచినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు, యజమాన్యం అప్రమత్తమై శ్యాంబాబును గుర్తించి ఉంటే బతికేవాడన్న అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేస్తున్నారు. ఇంత తీవ్రమైన పేలుడు ఘటనలో పరిశ్రమను సందర్శించి పూర్తి నివేదిక రూపొందించాల్సిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వ్యవహారంపై కూడా స్థానికులు, కార్మికులు తీవ్రంగా మండిపడుతున్నారు. బీడీఎల్ సీఐ రవీందర్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం పరామర్శించారు.

విద్యుదాఘాతంతో బేకరీ, జిరాక్స్ సెంటర్లు దగ్ధం



విద్యుదాఘాతంతో దగ్ధమైన బేకరీ షాప్, జిరాక్స్ సెంటర్

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 14: మండల కేంద్రమైన మంగళవారం నాగల్‌గిద్దలో అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్‌తో స్థానిక ఓ బేకరీ షాప్‌తో పాటు పక్కనే ఉన్న జిరాక్స్ సెంటర్లు దగ్ధమైందని బాధితులు నగేష్, ప్రేమ్‌సింగ్‌లు బుధవారం తెలిపారు. షాప్‌లో ఉన్న వివిధ రకాల మిషన్లతో పాటు ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధమైందన్నారు. బేకరీలో జరిగిన షార్ట్ సర్క్యూట్ వల్ల సుమారు పది లక్షలు, జిరాక్స్ సెంటర్‌లో రెండు లక్షల వరు నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా స్థానిక తహసీల్దార్ షబనబీ దగ్ధమైన షాపులను పరిశీలించి, పంచనామ నిర్వహించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

ఘనంగా వసంతపంచమి వేడుకలు


సిద్దిపేట షిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు


అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని మోతె శ్రీవెంకటేశ్వరాలయంలో భక్తుల పూజలు


కొండపాక: మర్పడగలో నీల సరస్వతిగా విజయదుర్గామాత


చిన్నకోడూరు: అనంతసాగర్ సరస్వతీ క్షేత్రంలో చిన్నారుల అక్షర స్వీకారాలు

శ్రీసరస్వతీ అమ్మవారి జన్మదినోత్సవమైన వసంతపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లాలోని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలు విద్యాసంస్థల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

చిన్నకోడూరు, ఫిబ్రవరి 14: సిద్దిపేట జిల్లా నుంచే కాకుండా, ఇతర జిల్లాల నుంచి తరలివచ్చిన భక్తులతో మండలంలోని అనంతసాగర్ గ్రామ శివారులోని సరస్వతీ క్షేత్రం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీసరస్వతీ జన్మోత్సవం, రథోత్సవం, ధార్మిక ప్రవచనం, కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సరస్వతీ క్షేత్రంలో చిన్నారులకు అక్షర స్వీకారాలు కొనసాగాయి. చిన్నకోడూరు పోలీసులు సరస్వతీ క్షేత్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

● **సిద్దిపేట అర్బన్:** సిద్దిపేటలోని శ్రీ షిరిడీ సాయిబాబా దేవస్థానంలో వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని బుధవారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

●**మిరుదొడ్డి/దుబ్బాక:** మిరుదొడ్డి, దుబ్బాక, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో వసంత పంచమి పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలం మోతె శ్రీవెంకటేశ్వరాలయంలో వసంతపంచమిని ఆలయ ధర్మకర్త భాస్కర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతోపాటు యజ్ఞాన్ని నిర్వహించారు. అనంతరం తల్లితండ్రులు తమ పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు. దుబ్బాక, మిరుదొడ్డి మండలాల్లోని వివిధ పాఠశాలల్లో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.

● **కొండపాక:** మండలంలోని మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రంలో బుధవారం వసంత పంచమి వేడుకలు కనుల పండువగా జరిగాయి. విజయదుర్గామాత వీణాపాణియై నీల సరస్వతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 5 గంటలకు క్షేత్ర నిర్వాహకులు డాక్టర్ చెప్పెల హరినాథ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజతో ప్రత్యేక పూజాకార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వేదమంత్రోచ్చారణల మధ్య రుత్విక్కులు వివిధ ద్రవ్యాలతో అమ్మవారి అభిషేకం నిర్వహించి, పట్టువస్త్రాలతో అలంకరించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. మోహనకృష్ణశర్మ, వేదవ్యాస్ పీయూష్ పాండే రమణమూర్తి వైదిక నిర్వహణ చేయగా కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు జిల్లా సతీష్, మర్యాల రవీందర్, మర్యాల వీరేశం, నరసింహారెడ్డి, జి.మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పలు విద్యాసంస్థల్లో ..

వర్గల్, ఫిబ్రవరి 14: వర్గల్ మండల కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయం, మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో వసంత పంచమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వర్గల్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ రాజేందర్ సరస్వతీ అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం సీబీఎస్ఈ పదో తరగతి, 12వ తరగతి బోర్డు పరీక్షలకు హాజయ్యే విద్యార్థులకు పెన్నులు, హాల్ టికెట్లు పంపిణీ చేశారు.

● **కొండపాక:** కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో గల సరస్వతిమాత విగ్రహానికి పూజలు నిర్వహించారు. విద్యార్థులకు నోట్‌బుక్‌లు, స్వీట్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, పీఎస్ఆర్ సేవాసంస్థ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్, సంపత్ పాల్గొన్నారు.

● **నారాయణరావుపేట:** మండలంలోని మాటిండ్ల ఆర్డీఎఫ్ పాఠశాలలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితుడు పార్నంది పెద్దన్నశర్మ పంతులు విద్యార్థులకు వసంత పంచమి ప్రత్యేకత గురించి వివరించారు. అనంతరం పాఠశాలలో అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నర్సింగోజు విష్ణుమూర్తి, ప్రధానోపాధ్యాయుడు బాపురెడ్డి, అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయులు మల్లయ్య పాల్గొన్నారు.

● **గజ్వేల్/గజ్వేల్ టౌన్:** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ పాఠశాలలో సరస్వతిదేవిని ప్రత్యేకంగా అలంకరించారు. వేద పండితుల సమక్షంలో కుంకుమార్చన, పుష్పార్చన, ప్రత్యేక పూజలు చేశారు. ప్రీప్రైమరీ విద్యార్థులకు అక్షర స్వీకార మహోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇన్నారెడ్డి, డైరెక్టర్ థామస్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు విజయపాల్‌రెడ్డి, రాయప్ప తదితరులున్నారు.

16 వేల నాణాలతో పది అడుగుల చిత్రం



గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 14. మాఘ మాస శుక్ల పంచమి, సరస్వతీమాత జన్మదినోత్సవమైన వసంత పంచమిని పురస్కరించుకొని గజ్వేల్‌లో శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత తన కార్యాలయంలో 16 వేల నాణాలతో పది అడుగుల సరస్వతీ చిత్రాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు.

● **హుస్నాబాద్ రూరల్:** పట్టణంలోని కేరళ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లితండ్రులు తమ పిల్లలకు పాఠశాలలో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్, కరస్పాండెంట్ శైలేందర్ పాల్గొన్నారు.


వర్గల్ నవోదయలో వసంత పంచమి పూజలు

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

కొండపాక, ఫిబ్రవరి 14: పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటామని అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దుద్దెడలో గర్భిణులు, బాలింతలు చిన్నపిల్లలకు తీసుకోవాల్సిన పోషక విలువల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న బాలామృతంలో అనేక పోషక విలువలు ఉన్నాయన్నారు. బాలామృతాన్ని తప్పకుండా తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారాన్ని తీసుకొని రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలన్నారు.

నిషేధిత పేలుడు పదార్థాల పట్టివేత


స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు

కోహెడ, ఫిబ్రవరి 14: కోహెడ శివారులోని ఓ వెంచర్‌లో అక్రమంగా పేలుడు పదార్థాలు నిల్వ ఉన్నాయన్న సమాచారం మేరకు హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్, కోహెడ ఎస్ఐ తిరుపతి సంయుక్తంగా బుధవారం దాడులు నిర్వహించారు. వెంచర్‌లో వున్న ట్రాక్టర్‌లో దాదాపు 97 జిలెటిన్ స్టిక్స్ 100 డిటోనేటర్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ నిషేధిత పేలుడు పదార్థాలు కరీంనగర్‌కి చెందిన ఓర్సు సమ్మయ్యకి చెందినవని, అతడు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు. కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

రేషన్ బియ్యం పంపిణీలో అలసత్వం వద్దు

● **జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తనూజ**

మిరుదొడ్డి, ఫిబ్రవరి 14: రేషన్ బియ్యం పంపిణీలో సంబంధిత డీలర్లు అలసత్వం వహిస్తే కఠిన చర్యలుంటాయని, సకాలంలో వినియోగదారులకు అందించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తనూజ హెచ్చరించారు. బుధవారం మిరుదొడ్డిలోని రేషన్ దుకాణాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రేషన్ డీలర్లకు సంబంధించిన బియ్యం తూకం విషయంలో ఏమైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురాలన్నారు. ఆమె వెంట సిబ్బంది, రేషన్ డీలర్లు ఉన్నారు.

ఈథనాల్ ఫ్యాక్టరీ మా గ్రామంలో నిర్మించొద్దు

● **ఫ్యాక్టరీ ఉద్యోగులను నిర్బంధించిన గుగ్గిళ్ల గ్రామస్థులు**

బెజ్జంకి, ఫిబ్రవరి 14 : మండలంలోని గుగ్గిళ్ల గ్రామ శివారులో నిర్మిస్తున్న ఈథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం రోజు రోజుకూ వివాదాస్పదం అవుతుంది. ప్రభుత్వపరంగా అన్ని అనుమతులు లభించిన తర్వాతనే ఫ్యాక్టరీ నిర్మాణ పనులు మొదలు పెట్టామని యజమాన్యం, ఫ్యాక్టరీ నిర్మిస్తే మాకు చావే శరణ్యమని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుగ్గిళ్ల గ్రామ శివారులోని 557, 559, 561 సర్వే నెంబర్లలో ఈథనాల్ ఫ్యాక్టరీ యజమాన్యం ఫ్యాక్టరీ నిర్మాణం కోసం కంచె నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు పనులను అడ్డుకొని సంబంధిత ఫ్యాక్టరీ ఉద్యోగులను గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని గ్రామస్థులను సముదాయించినా ససేమిరా అనడంతో ఉన్నతాధికారులకు సమాచారాన్ని అందించారు. సిద్దిపేట ఏసీపీ సురేందర్ రెడ్డి, రూరల్ సీఐ ఎం. శ్రీనివాస్, ఎస్ఐ కృష్ణారెడ్డి గ్రామస్థులతో మాట్లాడారు. ఈ క్రమంలో గ్రామస్థులు పురుగుల మందు డబ్బాలతో పోలీస్ శాఖ అధికారుల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనలతో సమస్యలు పరిష్కారం కావని ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని గ్రామస్థులకు శాఖపరంగా న్యాయం చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

ఇబ్రహీంనగర్ శివారులో ఇసుక డంపు పట్టివేత

చిన్నకోడూరు, ఫిబ్రవరి 14 : మండలంలోని ఇబ్రహీంనగర్ గ్రామ శివారులో ఎలాంటి అనుమతి లేకుండా నిల్వ చేసిన ఇసుక డంపును బుధవారం సాయంత్రం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు గుర్తించి చిన్నకోడూరు పోలీసులకు అప్పగించారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

సాదాసీదాగా గజ్వేల్ మండల సర్వసభ సమావేశం

గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 14. గజ్వేల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ దాసరి అమరావతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశం సాదా సీదాగా జరిగింది. కేవలం నాల్గు శాఖలకు చెందిన అధికారులు క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల వివరాల గురించి తెలిపారు. విద్యా, వైద్యం, పోలీసు, ఎంపీడీవో, వంటి ముఖ్యమైన శాఖలకు చెందిన అధికారులు గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, ఎంపీటీసీలు, ఆయా శాఖలకు చెందిన అధికారులు జయపాల్‌రెడ్డి, దయాకర్, నాగరాజు, డిప్యూటీ తహసిల్దార్ భార్గవ్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

'విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి'

గజ్వేల్, ఫిబ్రవరి 14: విద్యార్థులు పుస్తక పఠనాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమాశశి సూచించారు.పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ బాలచంద్ర రచించిన ఫైనాన్షియల్ అకౌంటింగ్ పుస్తకాన్ని ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు. అనంతరం పుస్తక రచయిత బాలచంద్ర మాట్లాడారు. వారితో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జయరాజు, అధ్యాపకులు కస్తూరిబాయి, వీరయ్య, శ్రీలత, సరోజన, నరేశ్ తదితరులున్నారు.

గ్రామీణ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీయాలి

కొండపాక, ఫిబ్రవరి 14 : గ్రామీణ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీయాలని జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఆరెపల్లి మహాదేవ్ గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని దుద్దెడ ఉన్నత పాఠశాల ఆవరణలో పలు పాఠశాలల విద్యార్థుల మధ్య స్నేహపూర్వక క్రీడా పోటీలు బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సహించేందుకు పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు చంద్రబాను, రామచంద్రం, నర్సిరెడ్డిలను అభినందించారు. వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన బందారం విద్యార్థులకు, ద్వితీయ బహుమతి పొందిన దుద్దెడ పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

'చోరీల నివారణకు ప్రజలు సహకరించాలి'

చేర్యాల, ఫిబ్రవరి 14 : విలువైన వస్తువులు, ఆభరణాలు, నగదును ఇళ్లలో దాచిపెట్టకూడదని, బ్యాంకు లాకర్లలో లేదా ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకుని దొంగతనాల నివారణకు ప్రజలు సహకరించాలని చేర్యాల సీఐ ఎల్ శ్రీను అన్నారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసిన సీఐ ప్రజలకు పలు సూచనలు చేశారు. మేడారం తదితర జాతరలకు వెళుతున్న ప్రజలు తమ ఇళ్లలో విలువైన ఆభరణాలు, నగదు వదిలిపెట్టకూడదని, ఊరికి వెళుతున్న సమయంలో చుట్టుపక్కల వారికి, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో మంగళవారం రాత్రి కనువిప్పు కార్యక్రమం చేపట్టారు. సీఐ శ్రీను మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టు సిగ్గుచేటు

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 14: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్టు చేయడం సిగ్గుచేటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి విమర్శించారు. బుధవారం సిద్దిపేటలో బీఎస్పీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలోని జన్వాడ గ్రామంలో మైనారిటీ, దళిత బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి రోమాల బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి బక్రీ చెప్యాల అశోక్, అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్, నాయకులు పాల్గొన్నారు.

'రియల్టర్ల నుంచి మా భూములను కాపాడాలి'

హుస్నాబాద్‌రూరల్, ఫిబ్రవరి 14: మండలంలోని పోతారం(ఎస్) గ్రామంలో తమ భూములను కొందరు రియల్టర్లు అక్రమంగా స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని బుధవారం ఆర్డీవో కార్యాలయం ముందు బాధితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోతారం (ఎస్)లో 50, 63 సర్వేనెంబర్‌లో గల మూడు ఎకరాల అసైన్డ్ భూమిని కొంతమంది రియల్టర్లు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై తమ తాత ముత్తాల నుండి సాగు చేసుకుంటున్న తమ భూములను కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూములకు రక్షణ కల్పించాలని కోరారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోలు

మిరుదొడ్డి, ఫిబ్రవరి 14: మిరుదొడ్డి మండల ఎంపీడీవోగా గణేష్‌రెడ్డి బుధవారం కార్యాలయంలో పదవీబాధ్యతలను చేపట్టారు. గతంలో మెదక్ జిల్లా కొల్చారం మండల ఎంపీడీవోగా గణేష్ రెడ్డి విధులను నిర్వర్తించారు.

● **దుబ్బాక:** దుబ్బాక మండల ఎంపీడీవోగా ఉమాదేవి బుధవారం కార్యాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరించారు. వికారాబాద్ జిల్లాలో ఎంపీడీవోగా పనిచేసిన ఉమాదేవి బదిలీపై దుబ్బాకకు వచ్చారు.

●**నారాయణరావుపేట:** నారాయణరావుపేట నూతన ఎంపీడీవోగా జి. శ్రీరాములు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో మురళీధర్‌శర్మ ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ కావడంతో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మెదక్ జిల్లా నుంచి బదిలీపై వచ్చి విధుల్లో చేరారు.

●**రాయపోల్:** రాయపోల్, దౌల్తాబాద్ మండలాల్లో పనిచేస్తున్న ఎంపీడీవోలు బదిలీ కాగా, రాయపోల్‌కు బాలయ్య, దౌల్తాబాద్‌కు వెంకటలక్ష్మమ్మ ఎంపీడీవోలుగా బదిలీపై వచ్చారు. బుధవారం వీరిరువురు తమ కార్యాలయాల్లో బాధ్యతలు చేపట్టారు.

● **మద్దూరు:** మద్దూరు ఎంపీడీవోగా ఎస్. రాంమోహన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన శ్రీనివాస్‌గౌడ్ పెద్దపల్లికి బదిలీపై వెళ్లగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రబాద్ మండలంలో పని చేసిన రాంమోహన్ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

● **హుస్నాబాద్‌రూరల్:** హుస్నాబాద్ ఎంపీడీవోగా వేణుగోపాల్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జనగామ జిల్లా చిలుపూర్ మండల ఎంపీడీవోగా పనిచేసిన రాఘవేందర్‌రెడ్డి హుస్నాబాద్ ఎంపీడీవోగా బదిలీపై వచ్చారు. బుధవారం బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

● బెజ్జంకి: బెజ్జంకి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా జె. కృష్ణారెడ్డి, ఎంపీడీవోగా బండి లక్ష్మప్ప బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి జిల్లా మద్నూర్ పోలీస్ స్టేషన్ నుంచి ఎస్ఐ కృష్ణారెడ్డి, వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం నుంచి ఎంపీడీవో లక్ష్మప్ప బదిలీపై వచ్చారు.

సిద్దిపేట ఏసీపీ బదిలీ

సిద్దిపేట క్రైం, ఫిబ్రవరి 14: సిద్దిపేట ఏసీపీ సురేందర్ రెడ్డి ఆదిలాబాద్ డీసీఆర్బీలో డీఎస్పీగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న జీ.మధు సిద్దిపేట బదిలీపై రానున్నారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మిరుదొడ్డి ఎస్ఐగా పరశురాములు

మిరుదొడ్డి,ఫిబ్రవరి14: మిరుదొడ్డి మండల ఎస్ఐగా పరశురాములు బుధవారం పదవీబాధ్యతలను స్వీకరించారు.

రైతులు ఈకేవైసీ చేసుకోవాలి

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 14: పట్టదారు పాస్‌పుస్తకం ఉండి పీఎం కిసాన్ డబ్బు పడుతున్న రైతుల, కొత్తగా దరఖాస్తు చేసుకున్న రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాల్సి వుంటుందని మర్కూక్ మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని శివార్‌వెంకటాపూర్, వర్ధరాజపూర్, మర్కూక్, ఎర్రవల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపట్టారు.

కొండపోచమ్మ నుంచి 'హల్దీ'లోకి నీటిని వదలాలి

● **బీఆర్ఎస్ నాయకుల నిరసన**


వర్గల్ సమీపంలోని సంగారెడ్డి కెనాల్ వద్ద నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వర్గల్, ఫిబ్రవరి 14 : రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని అందుకోసం కొండపోచమ్మ ప్రాజెక్టు సంగారెడ్డి కెనాల్ నుంచి హల్దీవాగు ద్వారా నిజాంసాగర్‌లోకి సాగునీటిని విడుదల చేయాలని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టిదేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వర్గల్ నవోదయ వద్ద సంగారెడ్డి కెనాల్ వద్ద నిరసన వ్యక్తం చేసి, సాగునీటిని వదలాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సాగునీటికి ఇబ్బందులు లేకుండేనని, రైతులు అడగగానే గంటలోపే కొండపోచమ్మ ప్రాజెక్టు నుంచి సాగునీటిని వదలేవాళ్లమన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డికి పలుమార్లు అధికారుల ద్వారా చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. కొండపోచమ్మ ప్రాజెక్టు సంగారెడ్డి కెనాల్ నుంచి హల్దీవాగులోకి నీళ్లు వదిలినట్లయితే 32 కుంటలు నిండుతాయని, లక్ష ఎకరాల వరకు సాగు నీరు అందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టవద్దన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని పక్షంలో రాజీవ్ రహదారిపై రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు నగరం కనకరాజు, గణేశ్, జడ్పీటీసీ బాలు యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షుడు దేవగణిక నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు రోజుల క్రితమే సాగునీరు

వదిలాం.. తెలియదా?


విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ మోహన్

వర్గల్, ఫిబ్రవరి 14: కొండపోచమ్మ ప్రాజెక్టు సంగారెడ్డి కెనాల్ ద్వారా హల్దీ వాగులోకి నాలుగు రోజుల క్రితమే సాగునీటిని వదిలాం కదా.. ఆ విషయం తెలుసుకోకుండనే బీఆర్ఎస్ నాయకులు ఇక్కడకు వచ్చి అనవసర రాద్ధాంతం చేయడం హాస్యాస్పదంగా ఉందని వర్గల్ మాజీ ఎంపీపీ బాగనోల్ల మోహన్ విమర్శించారు. బుధవారం వర్గల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీకి రాకుండా ఫామ్‌హౌస్‌లో పడుకున్న కేసీఆర్‌కు ఎందుకు ఓట్లేశామా అని ప్రజలు బాధపడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు వింటుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల్లో ఒక్కొక్క పథకం అమలైనాకొద్దీ బీఆర్ఎస్ నాయకులు గుండెల్లో దడ మొదలైందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిపై లేనిపోని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు నందన్, నర్సారెడ్డి, గోవర్ధన్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

వరి పంటను పరిశీలించిన రైతు రక్షణసమితి నాయకులు


మొగిపురుగుతో దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న రైతు రక్షణ సమితి నాయకులు

సిద్దిపేట అగ్రికల్చర్, ఫిబ్రవరి 14: వరి పంటకు చీడ పీడలు ఆశించి యాసంగి పంట పూర్తిగా నష్టపోయిందని, ప్రభుత్వం అధికారులతో సర్వే చేయించి జరిగిన నష్టాన్ని నివేదికల ప్రకారం రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మారెడ్డి రామలింగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సిద్దిపేట మండలం ఎన్సాన్‌పల్లి, తదితర గ్రామాల్లో వరి పంటను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పంటల బీమా పథకానికి ప్రభుత్వమే పూర్తి ప్రీమియం చెల్లించి బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పదేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యల్ని పట్టించుకోకుండా వారి జీవితాలతో ఆడుకుంటున్నాయన్నారు. మోగి, ఎర్ర చీడ పురుగులతో వరి పంటలు ఇప్పటికే చాలా నష్టపోయారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా రైతు కష్టాలను అర్థం చేసుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మీన మేశాలు లెక్కించకుండా యాసంగిలో వరి పండిస్తున్న రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనతో సంబంధం లేకుండా పంట బీమా ప్రీమియంను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, యాదవరావు, లక్ష్మయ్య, వెంకట రాంరెడ్డి, రాజయ్య, పోచయ్య పాల్గొన్నారు.


సమ్మక్క-సారమ్మలను వనప్రవేశానికి తీసుకువెళ్తున్నపూజారులు

తంగళ్లపల్లిలో సమ్మక్క-సారలమ్మ వన ప్రవేశం

కోహెడ, ఫిబ్రవరి 14 : మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో బుధవారం సమ్మక్క-సారలమ్మలను కోయపూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి వన ప్రవేశం చేశారు. ఈనెల 21 నుంచి 24 వరకు జాతర జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతరకు ముందు అమ్మవార్లు సింగరయ్య ప్రాంతం సమీపంలో పూజారులు బోనాలతో తరలివెళ్లి అమ్మవార్లను వనప్రవేశంలో పెట్టారు. జాతర జరిగే రోజున సమ్మక్క-సారలమ్మలను ఈ వన ప్రవేశం నుంచి అమ్మవార్లను గద్దెకు తీసుకు వస్తారు. బుధవారం గ్రామ దేవత అయిన పోషమ్మకు ఘనంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాము నాగేశ్వరి-శ్రీకాంత్, జాతర కమిటీ సభ్యులు ఉన్నారు.

పుల్వామా అమరవీరులకు ఘన నివాళి



గజ్వేల్‌లో పుల్వామా అమరవీరులకు నివాళులర్పిస్తున్న ప్రజలు

గజ్వేల్, ఫిబ్రవరి 14: పుల్వామాలో ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు గజ్వేల్‌లో ప్రజలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి వివేకానందుడి విగ్రహంవరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

ఖోఖోలో సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

వర్గల్, ఫిబ్రవరి 14 : ఈ నెల 13, 14 తేదీల్లో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ మహిళల ఇంటర్ కళాశాల టోర్నమెంట్‌లో వర్గల్ మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు విజయం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రావు బుధవారం తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 17 కళాశాలల విద్యార్థులు పాల్గొనగా అందులో మొదటి స్థానం వర్గల్ కళాశాలకు రావడం అభినందనీయమన్నారు. సత్తా చాటిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఏడీఏ

రాయపోల్, ఫిబ్రవరి 14: ప్రస్తుతం వరి పంటలో మొగి పురుగు, సల్ఫైడ్ ధాతువుతో నష్టం వాటిల్లుతుందని, వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని గజ్వేల్ ఏడీఏ బాబూనాయక్ సూచించారు. బుధవారం ఆయన రాయపోల్, తిమ్మకపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సల్ఫైడ్ ధాతువుతో వరిపంట వేర్లు కుళ్ళి, పిలకలు మాడినట్లు, ఎండినట్లు కనిపిస్తాయన్నారు. నివారణకు పొలంలో నీటిని పూర్తిగా తీసివేసి ఆరబెట్టి తడి, పొడి పద్ధతిలో నీటి తడులు వేసుకోవాలి. మల్టీకే అనే మందును పిచికారి చేయాలన్నారు.

ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి: సీఐ

● **రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు సందర్భంగా పలుమండలాల్లో అవగాహన కార్యక్రమాలు**

సిద్దిపేట క్రైం, ఫిబ్రవరి 14 : వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ వాహనదారులకు సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, ఎంవీఐ లక్ష్మణ్, జనార్దన్‌రెడ్డి, ఆధ్వర్యంలో హెల్మెట్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ వేములవాడ కమాన్ నుంచి బీజేఆర్ చౌరస్తా వరకు తిరిగి ముస్తాబాద్ చౌరస్తా వరకు నిర్వహించి వాహనదారులకు, ప్రజలకు, వ్యాపారులకు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, ఆర్టీవో ఆఫీస్ సిబ్బంది, పట్టణ యువకులు తదితరులు పాల్గొన్నారు.

● **గజ్వేల్/గజ్వేల్ టౌన్:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని గజ్వేల్ సీఐ బి.సైదా పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తాలో ప్రజలకు, వాహనదారులకు, వ్యాపారులకు రోడ్డు భద్రతా నియమ, నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగినప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని, వారితో గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


సిద్దిపేటలో హెల్మెట్ ర్యాలీ నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీవో అధికారులు, సిబ్బంది

అదేవిధంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్లో విద్యార్థులకు మోటార్ వెహికిల్ చట్టంపై ట్రాఫిక్ సీఐ మురళి అవగాహన కల్పించారు.

● **మిరుదొడ్డి:** ప్రతీ వాహనదారుడు కచ్చితంగా రోడ్డు భద్రతను పాటించాలని దుబ్బాక సీఐ శ్రీనివాస్ సూచించారు. బుధవారం దుబ్బాకలో ఎస్ఐ గంగరాజు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వార్షికోత్సవాలను నిర్వహించారు. అలాగే మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల్లో ఎస్ఐ భువనేశ్వర్ ఆధ్వర్యంలో రోడ్డుభద్రత వారోత్సవాలను నిర్వహించారు. వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

● **చేర్యాల:** ప్రతీవాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు అన్నారు. రోడ్ సేఫ్టీ ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆయన కొమురవెల్లి మండలకేంద్రంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా చేర్యాల పట్టణంలో పోలీసులు స్థానిక అంగడిబజారు చౌరస్తాలో వాహనదారులకు గులాబీపూలు, అరటిపండ్లు అందించారు. ప్రతీ వాహనదారుడు విధిగా రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఎస్ఐ దామోదర్, ఏఎస్ఐ నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

● **కొండపాక:** రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని తొగుట సీఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. కుకునూరు పల్లి వద్ద రాజీవ్ రహదారిపై బుధవారం రోడ్డు భద్రత వారోత్సవాలపై వాహనదారులకు సీఐ పలు సూచనలు చేశారు. అలాగే సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

● **తొగుట:** మండలంలోని వెంకట్రావుపేటలో బుధవారం సాయంత్రం తొగుట ఎస్ఐ లింగం ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ వాహనదారుడు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.